ఆందోళన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సమ్మయ్య

విద్యాశాఖ అధికారులపై ఇద్దరు టీచర్ల నిరసన

తమను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆందోళన

జనగామ, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : చిన్నచిన్న కారణాలు సాకుగా చూపి తమను అన్యాయంగా సస్పెండ్ చేసి నెలల తరబడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇద్దరు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పాలకుర్తి మండలం గూడూరు జడ్పీ స్కూల్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు వాకర్ సాయంతో భార్యతో వచ్చి ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ 45 రోజుల క్రితం తనను అన్యాయంగా సస్పెండ్ చేసి రీ-ఇన్‌స్టిట్యూట్ చేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు తిప్పుకుంటున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో బాధపడుతున్నా కనికరించడంలేదన్నారు. మరోవైపు ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన డీఈవో తన సామాజిక వర్గానికి చెందిన పాఠశాల హెడ్మాస్టర్ మాటలు విని చిన్న కారణంతో తనను సస్పెండ్ చేశారని బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ సస్పెన్షన్‌కు గురైన సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం వివరణ పత్రాన్ని ఇచ్చినా తిరిగి నియామకం చేయకుండా రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

బచ్చన్నపేట, జనవరి 8 : మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టస్ట్ విద్యార్థులకు బుధవారం హనుమకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ అందించారు. లయన్స్‌క్లబ్ బాధ్యుడు కృష్ణ కిశోర్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ప్యాడ్లు అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపింది. సీనియర్ అసిస్టెంట్ అనురాగ్ సహకారంతో లయన్స్‌క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి : సీఐ

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

నర్మెట, జనవరి 8: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండి వాటిని నియంత్రించాలని నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఫోన్లలో వచ్చే ఓటీపీలను ఇతరులకు చెప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిస కావద్దని సూచించారు. సైబర్ నేరాగాళ్లు వీడియో కాల్ చేసి నేరాలకు పాల్పడితే తక్షణమే 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎన్ నాగేష్ పాల్గొన్నారు.

గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 60 వేల సీట్లలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతిలో ప్రవేశాలు, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీవోఈల్లో 9వ తరగతిలో ఖాళీలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల్లో ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్‌వోఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్‌ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు : సీఐ

మాట్లాడుతున్న సీఐ జీ వేణు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : చైనా మంజా ద్వారా అనేక మందికి ప్రమాదాలు జరిగాయని, అందుకే దీనిని షాపుల్లో విక్రయించొద్దని సీఐ వేణు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పతంగులు ఎగురవేసే వారు చైనా మాంజాను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం నిషేధించినందున విక్రయించొద్దని దుకాణదారులను ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలి

తరిగొప్పుల, జనవరి 8 : ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని మండల విద్యాధికారి నెల్లుట్ల జానకీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ నూతన క్యాలెండెర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తున్నందున అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల కార్యదర్శి కొండ శ్రీనివాస్, సభ్యులు మనుక సంపత్, శ్రీరాములు, జయేందర్, యూసూఫ్, గూడ నాగరాణి పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు సోలార్ ప్లాంట్లు

- వెయ్యి మెగావాట్ల ఉత్పత్తికి రాష్ట్ర సర్కారు ప్రణాళిక
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : మహిళా సాధికారతలో భాగంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధనశాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకు అందివస్తున్న నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమం లో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని ఆయన వివరించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలని కలెక్టర్లను కోరారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్ల అంశంలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్‌కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని ఆయన తెలిపారు. ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో నాలుగు చోట్ల మొత్తం 20 ఎకరాలు గుర్తించామని తెలిపారు. మిగతా ప్రక్రియ కూడా వేగవంతం పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, పీడీ డీఆర్‌డీఏ వసంత పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు : కలెక్టర్

రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించాలని, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారరు. బుధవారం క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి ఆర్డీవోలు, ఎస్డీసీలు, తహసీల్దార్లతో సోలార్ పవర్ ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్ షాపులు, తదితర అంశాలపై గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి అన్ని మాడ్యూల్స్‌లో ఏదైనా టెక్నికల్ లేదా ఉపయోగించే విధానంలో కలిగే సమస్యలపై మండలాల వారీగా పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని సూచించారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60 వేల సీట్లకు గాను కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో బ్యానర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

11 నుంచి చాగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు మండలంలోని చాగల్‌లో రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వాగత్ యూత్ గౌరవాధ్యక్షుడు పోగుల సారంగపాణి, అధ్యక్షుడు కూనరాజు, కోశాధికారి అన్నెపు అనిల్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ నేతృత్వంలో చాగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో 16 ఏళ్లుగా రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహించి ఎంతో మంది క్రీడాకారులకు చేయూతనిచ్చామన్నారు. ఈ క్రీడల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ రూ.40 వేలు, తృతీయ రూ.30 వేలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగు యాకయ్య, సోన్నాయిల సురేశ్, బూర్ల కుమార్, కత్తెరశాల వెంకటేశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సర్పంచ్‌ల సంఘం జేఏసీ డిమాండ్

హైదరాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచులు

జనగామ రూరల్, జనవరి 8 : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని స్థానిక సంస్థల ఎన్నికల కమిషనర్ కార్యాలయం ముందు జనగామ మండలంలోని మాజీ సర్పంచ్‌లు ధర్నా నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం మాజీ సర్పంచులు అభివృద్ధి పనులకు వెచ్చించిన బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అప్పులు తెచ్చి నానా వ్యయప్రయాసాలకు ఓర్చామని వివరించారు. కొందరు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల బాధతో సతమతమవుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపకుండా బిల్లులు విడుదల చేయాలన్నారు. కులగణన సక్రమంగా పూర్తి చేసిన తర్వాత రిజర్వేషన్ల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, కార్యదర్శి రాంపాక నాగయ్య, రాష్ట్ర నాయకురాలు బొల్లం శారద, సానబోయిన శ్రీనివాస్, మల్ల యయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల ఎత్తిపోతలతో ఆరు లక్షల ఎకరాల సాగునీరు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : వచ్చే రెండేళ్లలో దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరు లక్షల ఎరాలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని రిజర్వాయర్ పంప్‌హౌస్ వద్ద నుంచి 1ఎల్ నుంచి 7 ఎల్ కాలువల ద్వారా రెండో పంటకు సాగు నీటిని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ 2003లో ఈ దేవాదుల పథకం ప్రారంభమైందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రస్తుతం రూ.15 వేల కోట్లు అంచనాతో పనులు నడుస్తున్నాయన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గ ప్రణాళిక ప్రకారం లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులను వేగవంతం చేస్తామన్నారు. 7ఎల్ కాల్వ నుంచి 8ఎల్ కాల్వ మధ్యలో పూడిక ఉందని, తుప్పలతో నిండి ఉందన్నారు. దీంతో నవాబుపేట వరకు సాగునీరు అందించడం కష్టంగా ఉందన్నారు. ప్రధాన కాల్వ నుంచి నవాబుపేట వరకు కాలువల మరమ్మతు, లైనింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 148 కోట్లు మంజూరు చేసిందన్నారు. సంవత్సరంలోపు పంట కాల్వలను మరమ్మతు చేసి లక్షా 50వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పని చేస్తున్నామని కడియం అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్ బాబు, డీఈఈ సంపత్ కుమార్, ఏఈఈ యాసర్, మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, నీల గట్టయ్య, పోగుల సారంగపాణి, సింగపురం వెంకటయ్య, కనకం రమేశ్, కొలిపాక సతీష్, తెల్లాకుల రామకృష్ణ, మంద రాజు, జే.రాజశేఖర్‌రెడ్డి, చేపూరి ప్రభాకర్, ఆకుల నర్సయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కడియం

రఘునాథపల్లి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజ్వరాయర్ కుడికాల్వ ద్వారా బుధవారం లింగాలఘనపురం మండలానికి సాగునీరు విడుదల చేశారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లం అజయ్, లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి-నరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు లింగాజీ, బోనాసి శ్రీకాంత్, కడారి చిన్న నగేశ్, నామాల బుచ్చయ్య, బాషుమియా పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

సదస్సులో మాట్లాడుతున్న విజయపాల్‌రెడ్డి

జనగామ రూరల్, జనవరి 8 : సాంకేతిక వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వీటి నియంత్రణపై దృష్టి పెట్టాలని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ పాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని యశ్వంతాపూర్ వద్దగల క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. జనగామ అర్బన్ సీఐ దాయోదర్ రెడ్డి, ఎస్సై శ్వేత మాట్లాడారు. అపరిచితుల నుంచి ఫోన్ వస్తే లిఫ్ట్ చేయొద్దన్నారు. వివిధ కంపెనీల పేర వచ్చే తప్పుడు ప్రకటనలను, మోసాలను గమనించాలన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మి వాటిని ఎవరికీ షేర్ చేయొద్దన్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : ప్రజల సమస్యల పరిష్కారం కోసం, మౌలిక సదుపాయాల కోసం పోరాడుతున్నట్లుటు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సభ్యుడు తోడంగెల అయిలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాపర్తి రాజు మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని కోరారు. జిల్లా మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పోరాటం చేస్తామన్నారు.

తప్పిపోయిన మహిళ అప్పగింత..

జనగామ, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : బచ్చన్నపేట మండలం పోచన్నపేటకు చెందిన మతిస్థిమితం లేని మహిళను బుధవారం సఖీ సెంటర్ ప్రతినిధులు బాధితురాలి కుటుంబానికి అప్పగించారు. హెల్ప్‌లైన్ నంబర్ నుండి సమాచారం అందుకున్న సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మహిళతో మాట్లాడి సఖి కేంద్రంలో వసతి సౌకర్యం కల్పించారు. బాధితురాలి వద్ద ఉన్న ఆధార్‌కార్డుతో కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించామని సఖీ కేంద్ర నిర్వాహకురాలు రేణుక తెలిపారు.

టూరిజం ప్రదేశాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, వేదికపై ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, అధికారులు

పాలకుర్తి, జనవరి 8: పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పర్యాటక ప్రాంతాలతో పాటు సోమేశ్వరస్వామి ఆలయం, వల్మిడి ఆలయాల అభివృద్ధిపై పనులపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పర్యాటక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వల్మిడిలో కల్యాణ మండపం, వాల్మికి మహాముని మెమోరియల్ స్టాచ్, అదనపు గదుల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. బమ్మెర పోతన పర్యాటక పనులకు రీటెండర్ పిలవాలని సూచించారు. సోమేశ్వరాలయంలో పని చేసే సిబ్బందిలో బదిలీ చేపట్టాలని ఆదేశించారు. ఆలయ సిబ్బంది విధుల్లో ఆలసత్వం వహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్మిడి, పాలకుర్తి ఆలయాల భూములను కాపాడాలని సూచించారు. ఆనంతరం వల్మిడిలో ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దళితులు తమకు ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరగా మంజూరు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం : కలెక్టర్

పాలకుర్తి సోమేశ్వరాలయంలో ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హెచ్చరించారు. నెల రోజుల్లో ఆలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు చేపడుతామన్నారు. సోమేశ్వరాలయంలో కొబ్బరికాయల టెండర్ బకాయి దారులు ఈ నెల 31వ తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారికి సంబంధించిన ఆస్తులను సీజ్ చేస్తామన్నారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పర్యాటక పనుల్లో వేగం పెంచుతామన్నారు. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు ఇప్పించి పనుల పురోగతికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి, ఆర్‌డీవో డీఎస్ వెంకన్న, జిల్లా టూరిజం అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈలు రాజేంద్ర, ఆశోక్, పీఆర్‌డీఈ చారి, కాంట్రాక్టర్ కోడూరు నర్సింహారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, అర్చకులు డీవీఆర్ శర్మ, చైర్మన్ వాసూరి రవి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, గంగు కృష్ణమూర్తి, జలగం కుమార్ పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినితో కలిసి ఆయన మాట్లాడారు. పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013 (నివారణ, నిషేధం, పరిహారం), మహిళా సాధికారత, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మిషన్ పరివర్తన కింద మాదకద్రవ్యాల నిరోధ చట్టం, బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్‌పై మహిళా ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సహా అన్ని శాఖల కార్యాలయాల్లో పనిచేసే మహిళల దృష్ట్యా ఇంటర్నల్ కంప్లైయింట్ కమిటీ (ఐసీసీ) ఏర్పాటు చేయాలన్నారు.

కమిటీ సభ్యుల పేర్లు బోర్డుపై ఉండాలి

కమిటీలో ఉండే సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లను ఆయా కార్యాలయాల్లో అందరికీ కనిపించేలా బోర్డు ఉండాలన్నారు. అక్కడ పనిచేసే ఏ మహిళ అయినా వేధింపులకు గురైతే కమిటీలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళా